**మన తెలంగాణ**/నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దేశానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు చేసిన సేవలను మరిచిపోవడమే కాకుండా మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పివి కొనియాడారు. సోమవారం నిజామాబాద్‌లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి నరసింహారావు విగ్రహాన్ని పివి కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్‌రావుతో కలిసి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకార్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో మొత్తం కుదైలైన సందర్భంలో పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమో రామచంద్ర అనుకుంటున్న క్లిష్ట సమయంలో ప్రధాని అయిన పివి కేవలం తన మేధోసంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూనుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళ జాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు పివి తీసుకున్న చర్యల వల్ల ఈరోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికి మర్చిపోదని స్పష్టం చేశారు. కానీ అటువంటి విషయాన్ని కూడా మరిచిపోయి మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతి తెలంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటి చెబుతామని ప్రపంచానికి పివి స్ఫూర్తిని పంచుతామని అన్నారు. పివి విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్‌కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికి తెలుస్తుందని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి 14భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తి కాదని కొనియాడారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటి సాంఘిక సంక్షేమ పాఠశాలలను సర్వేల్‌లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ విద్యాలయాలను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బో ర్గాం (పి) చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్‌రావు, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్ హాజరయ్యారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో అతిథులకు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిలు పివి నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం : మంత్రి కెటిఆర్



**మనతెలంగాణ**/హైదరాబాద్ : కడుపులు కొట్టడమే తప్ప, మంచితనం కనుచూ పు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదలు, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపడుతున్న ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయమని మంత్రి కెటిఆర్ కొనియాడారు. ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులను మంత్రి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధిహామీ కూలీలకు లంచ్‌బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా తయారు చేసిన బ్యాగ్‌లను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ వినూత్న సేవలందిస్తున్నారని కెటిఆర్ ప్రశంసించారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాజాగా చేపట్టిన ఉ పాధి కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ మానవత్వంతో కూడుకుందని ఆయన కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా వారికి కూడా ఏదో చేయాలన్న సంకల్పంతో బ్యాగ్‌ల పంపిణీ ఆదర్శంగా, అనుసరణీయంగా ఉందని కెటిఆర్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలి : ఎంపి నామా

**మన తెలంగాణ**/ఖమ్మం బ్యూరో : చేనేత కార్మికులకు సంబంధించి నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలని బిఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కానిస్ట్యూషన్ క్లబ్ లో అఖిల భారత పద్మశాలి సంఘం హ్యాండ్లూమ్ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపి నామా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. చేనేతల అభివృద్ధి కి తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తూ ఆ రంగం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటీషిస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరడంతో పాటు పోచంపల్లిలో మూతబడిన చేనేత పార్క్ ను తిరిగి ఏర్పాటు చేసేందుకు కెటిఆర్ కేంద్రానికి పలు లేఖలు రాసిన సంగతిని నామా గుర్తు చేశారు. తాను రైతు బిడ్డనని, చిన్నతనంలో తన తల్లిదండ్రులు చేనేత వస్త్రాలనే ధరించే వారని నామా అన్నారు.

# మద్యం మత్తులో దారుణం

యువతిని వివస్త్రను చేసిన ప్రబుద్ధుడు

నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు




బాధితురాలికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లిన మహిళలు

**మన తెలంగాణ**/జవహర్‌నగర్: మద్యం మత్తులో నడి రోడ్డులో యువతిపై దాడి చేసి ఆపై వివస్త్రను చేశాడో ఓ దుర్మార్గుడు. కాపాడటానికి అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో ఎవరూ ముందుకు రావడానికి సాహసం చేయలేదు. దీంతో ఒంటిపై నూలుపోగు లేకుండా భయంతో అల్లాడిపోయింది. ఈ అమానీయమైన ఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుషాయిగూడ ఎసిపి వెంకటరెడ్డి, జవహర్‌నగర్ డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వడ్డెర పెద్ద మారయ్య (28) కూలిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు మద్యం తాగి రోడ్డుపై వచ్చే వారితో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి తల్లితో పాటు బయటకు వచ్చిన అతడు బాలాజీనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (26) రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వచ్చి ఆమెపై చేయివేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో యువతి ఎదురు తిరిగి అతనిపై చేయి చేసుకుంది. ఈ సంఘటనతో ఆ యువతితో మారయ్య, అతని తల్లి గొడవపడ్డారు. దీంతో రెచ్చిపోయిన మారయ్య ఆ యువతిపై విచక్షణరహితంగా దాడి చేసి ఒంటిపై ఉన్న బట్టలను చింపి వివస్త్రను చేశాడు. అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో వారు భయపడ్డారు. అటుగా వచ్చిన ఓ మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడికి పాల్పడటంతో భయంతో పారిపోయింది. కొద్ది సేపటికి ముగ్గురు మహిళలు ముందుకు వచ్చి ఒంటిపై కవర్ కప్పి రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాధిత మహిళతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ కావ్య, కార్పొరేటర్లు ఆలూరి సంగీ తారాజశేఖర్, లలితాయాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డితో పాటు పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధిత మహిళకు న్యాయం చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### రక్షణకు రాకుండా రికార్డు చేశారు : బాధితురాలు

తనను వివస్త్రను చేసేందుకు నిందితుడు ప్రయత్నించిన సమయంలో స్థానికులు ఎవరూ తనకు సహాయంగా రాలేదని బాధిత యువతి చెబుతుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ బస్టాండ్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న యువతిపై పెద్దమారయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై నిలదీస్తే తనపై దాడి చేశాడని బాధితురాలు మీడియాకు చెప్పారు. అయితే ఈ విషయమై తనను రక్షించాలని కోరినా కూడ ఎవరూ కూడ రాలేదన్నారు. ఒక వ్యక్తి తనను కాపాడేందుకు ప్రయత్నిస్తే పెద్దమారయ్య అతడిపై దాడికి యత్నించినట్టుగా బాధితురాలు చెప్పారు. స్థానికులు కొందరు తనకు రక్షణ రాకుండా ఈ ఘటనను సెల్ ఫోన్లలో రికార్డు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# కొండాలక్ష్మ ణ్ బాపూజీకి కాంగ్రెస్ నివాళి



**మన తెలంగాణ** / హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టిపిసిసి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సమరయోధులు కొండ లక్ష్మ ణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వీవర్ సెల్ చైర్మన్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారు తమ నైపుణ్యంతో సమాజానికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్ని పరిశ్రమలు ఉన్నా చేనేత కు ఉండే విలువ చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కొండ లక్ష్మ ణ్ బాపూజీ అని కాని కెసిఆర్ ఆయననుమరిచిపోయారన్నారు. అమరవీరుల స్థూపం పెట్టినా కొండ లక్ష్మ ణ్ బాపుజి పేరు లేకుండా చేశారన్నారు. చేనేతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్పొరేట్ కంపెనీలు అన్ని రంగాలలో చేరి చేనేత వృత్తులను దెబ్బతీసాయని, చేనేతకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సహం ఇవ్వడం లేదన్నారు. బతుకమ్మ చీరల పేరుతో బొంబాయి నుంచి చీరలు తెచ్చి సిరిసిల్ల చీరలంటూ మోసం చేశారని ఆరోపించారు. చేనేత రంగానికి ఎలాంటి సేవలు కావాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలోకి రాగానే తీరుస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.


## లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయం

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**మన తెలంగాణ**/హైదరాబాద్ : రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలిచితీరుతుందని ఆయనన్నారు. బిజెపి పాలకుల నిరంకుశ వైఖరికి ఇది చెంప పెట్టు లాంటిదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తిరిగి పార్లమెంట్ కు సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ చేనేత కార్మికులకు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అహింస పద్ధతులకు ఆయువు పోసిన నేత రంగాన్ని గౌరవించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. మహాత్మ గాంధీ లాంటి గొప్ప నాయకులు రాట్నాన్ని వడికి చేనేతకు ఉన్న ప్రాధాన్యత ను చాటి చెప్పారని గుర్తు చేశారు. నేడు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని ఆయనన్నారు.

# ఆల్మట్టి ఫుల్.. గేట్లు ఎత్తివేత

- వారం రోజుల్లో పూర్తి స్థాయికి తుంగభద్ర
- తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు
- 50శాతం నిండిన శ్రీశైలం
- గోదావరిలో తగ్గిన వరద ప్రవాహం
- భద్రాచలం వద్ద 20.30 అడుగులకు నీటిమట్టం



**మనతెలంగాణ**/హైదరాబాద్ : పడమటి కనుమల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. కృష్ణానది పరివాహకంగా కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలో ఆల్మట్టి జలాశయంలో నీటినిలువ గరిష్ట స్థాయికి చేరి నిండుకుండను తలపిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని ఆల్మట్మి ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఆల్మట్టి ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 129.72 టిఎంసీలు కాగా, సోమవారం సాయంత్రానికి ఆల్మటి రిజర్వాయర్‌లో నీటి నిలువ 126.38 టిఎంసీలకు చేరుకుంది. ఇక కేవలం మూడు అడుగులు మాత్రమే కుషన్ ఉండటంతో ప్రాజెక్టు అధికారులు ముందు జాగ్రత్తగా గేట్లు ఎత్తివేశారు. ఎగువ నుంచి ఆల్మట్టి ప్రాజక్టులోకి 70వేల క్యూసెక్కులు వరదనీరు చేరుతోంది. దీంతో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్టుగా రిజర్వాయర్ నుంచి బయటకు వదిలిపెడుతున్నారు. మరో వైపు కృష్ణనదికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర ప్రాజెక్టులో కూడా నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరువవుతోంది. ఈ ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటినిలువ సామర్ధ్యం 105టిఎంసీలు కాగా సోమవారం నాటికి నీటి నిలువ 86టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి తుంగభద్ర జలాశయంలోకి 8870 క్యూసెక్కుల నీరు చేరుతోంది. మరో వారం రోజుల్లో తుంగభద్ర ప్రాజెక్టు కూడా గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి కాలువల కింద ఆయకట్టుకు ఇప్పటికే సాగునీటి విడుదలను ప్రారంబించారు.

## తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు

ఎగువన ఆల్మట్టి తోపాటు నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండిపోవటంతో కృష్ణమ్మ తెలుగురాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 37.64టిఎంసీలు కాగా, ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 35.64టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 70వేలక్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు నుంచి బయటకు 63100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన తెలుగు రాష్ట్రాల ముఖద్వారంగా ఉన్న జూరాల ప్రాజెక్టులోకి55 వేల క్యూసెక్కులు నీరు చేరుతోంది. జూరాల ప్రాజెక్టు ఇప్పటికే గరిష్టస్థాయికి చేరువలో ఉంది. ఈ ప్రాజెక్టులో 9.66టిఎంసీల నీటినిలువ సామర్ధ్యం ఉండగా, సోమవారం నాటికి 8.32టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి వస్తున్న నీటిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి అనంతరం 37221క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

## 50శాతం నిండిన శ్రీశైలం

టిఎస్,ఏపి ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు సోమవారం నాటికి 50%నిండిపోయింది. ఈ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 215.81టిఎంసీలు కాగా, ఇప్పటికే నీటినిలువ 111.68టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి 42129క్యూసెక్కుల నీరు చేరుతోంది. దిగువన సాగర్ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి 312టిఎంసీలకు గాను 140టిఎంసీల నీరు నిలువ ఉంది.

## గోదావరికి తగ్గిన వరద

గోదావరిలో వరద ప్రవాహం క్రమేపి తగ్గుతూ వస్తోంది. ఎగువన మహారాష్ట్ర నుంచి శ్రీరాం సాగర్‌ప్రాజెక్టులోకి 5360క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఈ ప్రాజెక్టులో 90.300టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 84.81టిఎంసీల నీరు నిలువ ఉంది. కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పూర్తిగా నిలిచి పోయింది. రిజర్వార్‌లో 7.600టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 5.31టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 14151క్యూసెక్కుల నీరు చేరుతుండగా , 13,855క్యూసెక్కుల నీటిని బయటకు విడుదలు చేస్తున్నారు. ప్రాజెక్టులో 20.175టిఎంసీల గరిష్ట స్థాయి నీటి నిలువకుగాను 19.26టిఎంసీలనీరు నిలువ ఉంది.

## లక్ష్మి బ్యారేజ్‌కి 2,05,980క్యూసెక్కుల వరద

ప్రాణహిత నది ద్వారా వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్‌లోకి 2,05,980 క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా, వచ్చిన నీటిని వచ్చినట్టుగా బయటకు వదిలేస్తున్నారు. తుపాకులగూడెం సమ్మక్క సాగర్‌లోకి 2,12,450 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, వచ్చిన నీటని వచ్చినట్టుగా దిగువకు వదిలిపెడుతున్నారు. దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ప్రాజెక్టులోకి 1,85,397క్యూసెక్కుల నీరు చేరుతుండగా అంతే నీటిని దిగువకు వదిలిపెడుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 20.30అడుగుల వద్ద నదిలో 1,85,397 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

## నిలిచిపోయిన మంజీరా ప్రవాహం

ఎగువన వర్షాలు లేకపోవటంతో మంజీరా నదిలో నీటి ప్రవాహాలు నిలిచి పోయాయి. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి చిన్న ధారగా 505క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రాజెక్టులో నీటినిలువ 29.917టిఎంసీల గరిష్ట స్థాయికి గాను 27.64టిఎంసీల నీరు నిలువ ఉంది. నిజాంసాగర్‌లోకి ఎగవ నుంచి 1505క్యూసెక్కులు నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటినిలువ 17.80టిఎంసీల గరిష్ఠ స్థాయిలో నిండుకుండను తలపిస్తోంది.



## పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

ప్రారంభించిన మంత్రులు సత్యవతి, శ్రీనివాస్ గౌడ్

**మన తెలంగాణ** / హైదరాబాద్ : చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో 15రోజుల పాటు నిర్వహించే నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాల ను పరిశీలించారు. వాటి ప్రత్యేకతలు, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. జాతీయ వినియోగదారులను చేనేత వస్త్రాల వైపుకు ఆకర్షించడంతో పాటు చేనేత వస్త్రాల విక్రయాలను పెంచడం, చేనేత రంగాన్ని ప్రోత్సహించడం ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా మార్కెట్ కల్పించడానికి ఒక గొప్ప వేదిక ఈ ఎక్స్‌పో అని తెలిపారు. మన నేతన్నల అద్భుతమైన నైపుణ్యం చేనేత వస్త్రాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ ఎక్స్‌పోలో టీఎస్‌కో ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## వికలాంగుల సంక్షేమంపై మంత్రి కొప్పల సమీక్ష

చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారుల హాజరు



**మన తెలంగాణ** / హైదరాబాద్ : వికలాంగుల సహకార సంస్థ కార్యకలాపాలు, అమలు చేస్తున్న పథకాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. వికలాంగుల సహకార సంస్థ అనుసరించాల్సిన కార్యక్రమాలు, పలు అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, సంస్థ ఎండి శైలజ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా వికలాంగుల కోసం అధిక సంఖ్యలో బ్యాటరీ సైకిళ్ల కొనుగోలు, సంస్థ ఉద్యోగుల పిఆర్‌సి అమలు, వికలాంగులకు ఆత్మగౌరవ భవనం, సదరం సర్టిఫికెట్స్ కోసం ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుండి వికలాంగులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, వికలాంగుల చట్టం అమలు పై అన్ని జిల్లాలో అవగాహన కార్యక్రమాలు వంటి పలు అంశాలను చర్చించారు. వికలాంగుల శాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రబంజన్ రావు ఎడి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఇసుక లారీ బీభత్సం



**మన తెలంగాణ**/జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : ఇసుక లారీ అదుపు తప్పి బీభత్సం సృష్టించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ కూడలికి సమీపంలో చోటుచేసుకుంది. సోమవారం మ ధ్యాహ్న సమయంలో భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళుతున్న ఏపి 24వై4447నెంబర్ గల ఇసుక లారీ అంబేద్కర్ కూడలికి సమీపంలో రా గానే అదుపుతప్పి పార్కింగ్ చేసి ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలపై నుండి దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో రెండు కార్లు దెబ్బతినగా, సుమారు 10ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దుకాణం నుంచి అప్పుడే బ యటకు వచ్చిన వెలిశెట్టి రంజిత్ మోటార్ సైకిల్‌ను లారీ వచ్చి ఢీకొనగా వాహనాల మధ్యలో చాలా సేపు ఇరుక్కుపోయి తల్లడిల్లిపోయాడు. సు మారు గంట పాటు సహాయక చర్యలు చేపట్టి అతన్ని బయటకు తీసి ట్రా ఫిక్‌ను క్లియరెన్స్ చేశారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భూ పాలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ

- దేశానికి పివి చేసిన సేవలను కాంగ్రెస్ మరిచిపోయేలా ప్రయత్నాలు
- నిజామాబాద్‌లో పివి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్‌సి కవిత





**మన తెలంగాణ**/నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దేశానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు చేసిన సేవలను మరిచిపోవడమే కాకుండా మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పివి కొనియాడారు. సోమవారం నిజామాబాద్‌లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి నరసింహారావు విగ్రహాన్ని పివి కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్‌రావుతో కలిసి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకార్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో మొత్తం కుదేలైన సందర్భంలో పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమో రామచంద్ర అనుకుంటున్న క్లిష్ట సమయంలో ప్రధాని అయిన పివి కేవలం తన మేధోసంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూనుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళ జాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు పివి తీసుకున్న చర్యల వల్ల ఈరోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికి మర్చిపోదని స్పష్టం చేశారు. కానీ అటువంటి విషయాన్ని కూడా మరిచిపోయి మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతి తెలంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటి చెబుతామని ప్రపంచానికి పివి స్ఫూర్తిని పంచుతామని అన్నారు. పివి విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్‌కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికి తెలుస్తుందని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి 14భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తి కాదని కొనియాడారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటి సాంఘిక సంక్షేమ పాఠశాలలను సర్వేల్‌లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ విద్యాలయాలను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బో ర్గాం (పి) చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్‌రావు, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్ హాజరయ్యారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిలు పివి నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం : మంత్రి కెటిఆర్



**మనతెలంగాణ**/హైదరాబాద్ : కడుపులు కొట్టడమే తప్ప, మంచితనం కనుచూ పు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదలు, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపడుతున్న ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయమని మంత్రి కెటిఆర్ కొనియాడారు. ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులను మంత్రి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధిహామీ కూలీలకు లంచ్‌బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా తయారు చేసిన బ్యాగ్‌లను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ వినూత్న సేవలందిస్తున్నారని కెటిఆర్ ప్రశంసించారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాజాగా చేపట్టిన ఉ పాధి కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ మానవత్వంతో కూడుకుందని ఆయన కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా వారికి కూడా ఏదో చేయాలన్న సంకల్పంతో బ్యాగ్‌ల పంపిణీ ఆదర్శంగా, అనుసరణీయంగా ఉందని కెటిఆర్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలి : ఎంపి నామా

**మన తెలంగాణ**/ఖమ్మం బ్యూరో : చేనేత కార్మికులకు సంబంధించి నేషనల్ హ్యాండ్లూమ్ ఫాలసీ ప్రకటించాలని బిఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కానిస్ట్యూషన్ క్లబ్ లో అఖిల భారత పద్మశాలి సంఘం హ్యాడ్లూమ్ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపి నామా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. చేనేతల అభివృద్ధి కి తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తూ ఆ రంగం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటీషిస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరడంతో పాటు పోచంపల్లిలో మూతబడిన చేనేత పార్క్ ను తిరిగి ఏర్పాటు చేసేందుకు కెటిఆర్ కేంద్రానికి పలు లేఖలు రాసిన సంగతిని నామా గుర్తు చేశారు. తాను రైతు బిడ్డనని, చిన్నతనంలో తన తల్లిదండ్రులు చేనేత వస్త్రాలనే ధరించే వారని నామా అన్నారు.

# మద్యం మత్తులో దారుణం

యువతిని వివస్త్రను చేసిన ప్రబుద్ధుడు

నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు



బాధితురాలికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లిన మహిళాలు

**మన తెలంగాణ**/జవహర్‌నగర్: మద్యం మత్తులో నడిరోడ్డులో యువతిపై దాడి చేసి ఆపై వివస్త్రను చేశాడో ఓ దుర్మార్గుడు. కాపాడటానికి అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో ఎవరూ ముందుకు రావడానికి సాహసం చేయలేదు. దీంతో ఒంటిపై నూలుపోగు లేకుండా భయంతో అల్లాడిపోయింది. ఈ అమానీయమైన ఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుషాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి, జవహర్‌నగర్ డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వడ్డెర పెద్ద మారయ్య (28) కూలిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు మద్యం తాగి రోడ్డుపై వచ్చే వారితో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి తల్లితో పాటు బయటకు వచ్చిన అతడు బాలాజీనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (26) రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వచ్చి ఆమెపై చేయివేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో యువతి ఎదురు తిరిగి అతనిపై చేయి చేసుకుంది. ఈ సంఘటనతో ఆ యువతితో మారయ్య, అతని తల్లి గొడవపడ్డారు. దీంతో రెచ్చిపోయిన మారయ్య ఆ యువతిపై విచక్షణరహితంగా దాడి చేసి ఒంటిపై ఉన్న బట్టలను చింపి వివస్త్రను చేశాడు. అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో వారు భయపడ్డారు. అటుగా వచ్చిన ఓ మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడికి పాల్పడటంతో భయంతో పారిపోయింది. కొద్ది సేపటికి ముగ్గురు మహిళలు ముందుకు వచ్చి ఒంటిపై కవర్ కప్పి రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాధిత మహిళతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ కావ్య, కార్పొరేటర్లు ఆలూరి సంగీ తారాజశేఖర్, లలితాయాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డితో పాటు పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధిత మహిళకు న్యాయం చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## రక్షణకు రాకుండా రికార్డు చేశారు : బాధితురాలు

తనను వివస్త్రను చేసేందుకు నిందితుడు ప్రయత్నించిన సమయంలో స్థానికులు ఎవరూ తనకు సహాయంగా రాలేదని బాధిత యువతి చెబుతుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ బస్టాండ్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న యువతిపై పెద్దమారయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై నిలదీస్తే తనపై దాడి చేశాడని బాధితురాలు మీడియాకు చెప్పారు. అయితే ఈ విషయమై తనను రక్షించాలని కోరినా కూడ ఎవరూ కూడ రాలేదన్నారు. ఒక వ్యక్తి తనను కాపాడేందుకు ప్రయత్నిస్తే పెద్దమారయ్య అతడిపై దాడికి యత్నించినట్టుగా బాధితురాలు చెప్పారు. స్థానికులు కొందరు తనకు రక్షణ రాకుండా ఈ ఘటనను సెల్ ఫోన్లలో రికార్డు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# కొండాలక్ష్మ ణ్ బాపూజీకి కాంగ్రెస్ నివాళి



**మన తెలంగాణ** / హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టిపిసిసి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సమరయోధులు కొండ లక్ష్మ ణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వీవర్ సెల్ చైర్మన్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారు తమ నైపుణ్యంతో సమాజానికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్ని పరిశ్రమలు ఉన్నా చేనేత కు ఉండే విలువ చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కొండ లక్ష్మ ణ్ బాపూజీ అని కాని కెసిఆర్ ఆయననుమరిచిపోయారన్నారు. అమరవీరుల స్థూపం పెట్టినా కొండ లక్ష్మ ణ్ బాపుజి పేరు లేకుండా చేశారన్నారు. చేనేతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్పొరేట్ కంపెనీలు అన్ని రంగాలలో చేరి చేనేత వృత్తులను దెబ్బతీసాయని, చేనేతకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సహం ఇవ్వడం లేదన్నారు. బతుకమ్మ చీరల పేరుతో బొంబాయి నుంచి చీరలు తెచ్చి సిరిసిల్ల చీరలంటూ మోసం చేశారని ఆరోపించారు. చేనేత రంగానికి ఎలాంటి సేవలు కావాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలోకి రాగానే తీరుస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయం

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**మన తెలంగాణ**/హైదరాబాద్ : రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలిచితీరుతుందని ఆయనన్నారు. బిజెపి పాలకుల నిరంకుశ వైఖరికి ఇది చెంప పెట్టు లాంటిదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తిరిగి పార్లమెంట్ కు సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ చేనేత కార్మికులకు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అహింస పద్ధతులకు ఆయువు పోసిన నేత రంగాన్ని గౌరవించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. మహాత్మ గాంధీ లాంటి గొప్ప నాయకులు రాట్నాన్ని వడికి చేనేతకు ఉన్న ప్రాధాన్యత ను చాటి చెప్పారని గుర్తు చేశారు. నేడు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని ఆయనన్నారు.


ఫారం-G

కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ & తెలంగాణల వద్ద ఇ-కామర్స్ ఇండస్ట్రీగా ఆపరేట్ చేస్తున్న 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వక్తీకరణ కోరుతూ ఆహ్వానము

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)


| | సంబంధిత వివరములు | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ యొక్క PAN/ CIN/ LLP No. లతో పాటు పేరు | 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U72200KA2015PTC079186 |
| 2. | రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా | వుయ్ వర్క్, 1వ అంతస్తు, బ్లాక్ ఎల్ ఎంబసిటెక్ గ్రామం, ఔటర్ రింగ్ రోడ్, దేవరబిసనహళ్ళి, బెంగళూరు, కర్ణాటక-560103 |
| 3. | URL వెబ్‌సైట్ | www.shopx.in |
| 4. | ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటుచేసిన ప్రదేశం వివరములు | కంపెనీవారు మొబైల్ అప్లికేషన్ ద్వారా బిజినెస్ టు బిజినెస్ ("B2B") మోడల్‌పై వివిధ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు FMCG, సంబంధిత ఎలక్ట్రానిక్స్, మొబైల్స్‌లో ట్రేడింగ్ చేయుటకు "Shopx"ను ఏర్పాటు చేసినారు. అంతేగాక కంపెనీవారు వివిధ బ్రాండ్లు/తయారీదారులకు డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్‌తో కలుపుకొని కొనుగోలుదారులకు మరియు అమ్మకందారులకు end to end సేవలను ఏర్పాటుచేసినారు. కార్పొరేట్ డేటార్ గురించి తదుపరి వివరములు మరియు కనిపించని ఆస్తులను "తీర్మాన ప్రొసీజర్స్" ట్యాబ్ క్రింద వెబ్‌సైట్: www.shopx.in లోని "టీజర్"లో అప్‌లోడ్ చేసినారు. |
| 5. | ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క సామర్థ్యంగల స్థాపన | వర్తించదు |
| 6. | గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/ సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం | ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు INR 66.09 కోట్లు |
| 7. | ఉద్యోగులు/పనివారల సంఖ్య | ఎవరు లేరు |
| 8. | గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్ల వద్ద (షెడ్యూల్స్‌తో) లభించిన వాటితో కలుపుకొని తదుపరి వివరములు, రుణదాతల జాబితా, ప్రాసెస్ యొక్క అనంతర పరిణామాల కొరకు లభించిన సంబంధిత తేదీలు | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 9. | కోడ్ వద్ద లభించు, సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హతా ప్రామాణికము | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్ క్రింద లభించు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ప్రాసెస్ డాక్యుమెంట్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేది | 23 ఆగస్టు, 2023 |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేది | 02 సెప్టెంబర్, 2023 |
| 12. | ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేది | 07 సెప్టెంబర్, 2023 |
| 13. | EOI దాఖలు ప్రాసెస్‌కు ఇ-మెయిల్ ఐడి | IP.10iCSPL@in.gt.com |

సం/- సురేంద్ర రాజ్ గ్యాంగ్
(IBBI/IPA-001/1P-P01066/2017-2018/11773)
తీర్మాన నిపుణులు (ఆర్‌పి)
10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
జిటి రీస్ట్రక్చరింగ్ సర్వీసెస్ ఎల్‌ఎల్‌పి, ఎల్ 41, కన్నాట్ సర్కస్, న్యూ ఢిల్లీ-110001

తేది: 8 ఆగస్టు, 2023
ప్రదేశము: న్యూ ఢిల్లీ

# ఆల్మట్టి ఫుల్.. గేట్లు ఎత్తివేత

- వారం రోజుల్లో పూర్తి స్థాయికి తుంగభద్ర
- తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు
- 50శాతం నిండిన శ్రీశైలం
- గోదావరిలో తగ్గిన వరద ప్రవాహం
- భద్రాచలం వద్ద 20.30 అడుగులకు నీటిమట్టం



**మనతెలంగాణ**/హైదరాబాద్ : పడమటి కనుమల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. కృష్ణానది పరివాహకంగా కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలో ఆల్మట్టి జలాశయంలో నీటినిలువ గరిష్ట స్థాయికి చేరి నిండుకుండను తలపిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని ఆల్మట్మి ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఆల్మట్టి ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 129.72 టిఎంసీలు కాగా, సోమవారం సాయంత్రానికి ఆల్మటి రిజర్వాయర్‌లో నీటి నిలువ 126.38 టిఎంసీలకు చేరుకుంది. ఇక కేవలం మూడు అడుగులు మాత్రమే కుషన్ ఉండటంతో ప్రాజెక్టు అధికారులు ముందు జాగ్రత్తగా గేట్లు ఎత్తివేశారు. ఎగువ నుంచి ఆల్మట్టి ప్రాజెక్టులోకి 70వేల క్యూసెక్కులు వరదనీరు చేరుతోంది. దీంతో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్టుగా రిజర్వాయర్ నుంచి బయటకు వదిలిపెడుతున్నారు. మరో వైపు కృష్ణనదికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర ప్రాజెక్టులో కూడా నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరువవుతోంది. ఈ ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటినిలువ సామర్ధ్యం 105టిఎంసీలు కాగా సోమవారం నాటికి నీటి నిలువ 86టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి తుంగభద్ర జలాశయంలోకి 8870 క్యూసెక్కుల నీరు చేరుతోంది. మరో వారం రోజుల్లో తుంగభద్ర ప్రాజెక్టు కూడా గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి కాలువల కింద ఆయకట్టుకు ఇప్పటికే సాగునీటి విడుదలను ప్రారంబించారు.

### తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు

ఎగువన ఆల్మట్టి తోపాటు నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండిపోవటంతో కృష్ణమ్మ తెలుగురాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 37.64టిఎంసీలు కాగా, ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 35.64టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 70వేలక్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు నుంచి బయటకు 63100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన తెలుగు రాష్ట్రాల ముఖద్వారంగా ఉన్న జూరాల ప్రాజెక్టులోకి55 వేల క్యూసెక్కులు నీరు చేరుతోంది. జూరాల ప్రాజెక్టు ఇప్పటికే గరిష్టస్థాయికి చేరువలో ఉంది. ఈ ప్రాజెక్టులో 9.66టిఎంసీల నీటినిలువ సామర్ధ్యం ఉండగా, సోమవారం నాటికి 8.32టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి వస్తున్న నీటిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి అనంతరం 37221క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

### 50శాతం నిండిన శ్రీశైలం

టిఎస్,ఏపి ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు సోమవారం నాటికి 50%నిండిపోయింది. ఈ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 215.81టిఎంసీలు కాగా, ఇప్పటికే నీటినిలువ 111.68టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి 42129క్యూసెక్కుల నీరు చేరుతోంది. దిగువన సాగర్ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి 312టిఎంసీలకు గాను 140టిఎంసీల నీరు నిలువ ఉంది.

### గోదావరికి తగ్గిన వరద

గోదావరిలో వరద ప్రవాహం క్రమేపి తగ్గుతూ వస్తోంది. ఎగువన మహారాష్ట్ర నుంచి శ్రీరాం సాగర్‌ప్రాజెక్టులోకి 5360క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఈ ప్రాజెక్టులో 90.300టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 84.81టిఎంసీల నీరు నిలువ ఉంది. కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పూర్తిగా నిలిచి పోయింది. రిజర్వార్‌లో 7.600టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 5.31టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 14151క్యూసెక్కుల నీరు చేరుతుండగా , 13,855క్యూసెక్కుల నీటిని బయటకు విడుదలు చేస్తున్నారు. ప్రాజెక్టులో 20.175టిఎంసీల గరిష్ట స్థాయి నీటి నిలువకుగాను 19.26టిఎంసీలనీరు నిలువ ఉంది.

### లక్ష్మి బ్యారేజ్‌కి 2,05,980క్యూసెక్కుల వరద

ప్రాణహిత నది ద్వారా వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్‌లోకి 2,05,980 క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా, వచ్చిన నీటిని వచ్చినట్టుగా బయటకు వదిలేస్తున్నారు. తుపాకులగూడెం సమ్మక్క సాగర్‌లోకి 2,12,450 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, వచ్చిన నీటని వచ్చినట్టుగా దిగువకు వదిలిపెడుతున్నారు. దుమ్మగూడెం సీతమ్మసాగర్ ప్రాజెక్టులోకి 1,85,397క్యూసెక్కుల నీరు చేరుతుండగా అంతే నీటిని దిగువకు వదిలిపెడుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 20.30అడుగుల వద్ద నదిలో 1,85,397 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

### నిలిచిపోయిన మంజీరా ప్రవాహం

ఎగువన వర్షాలు లేకపోవటంతో మంజీరా నదిలో నీటి ప్రవాహాలు నిలిచి పోయాయి. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి చిన్న ధారగా 505క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రాజెక్టులో నీటినిలువ 29.917టిఎంసీల గరిష్ట స్థాయికి గాను 27.64టిఎంసీల నీరు నిలువ ఉంది. నిజాంసాగర్‌లోకి ఎగవ నుంచి 1505క్యూసెక్కులు నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటినిలువ 17.80టిఎంసీల గరిష్ఠ స్థాయిలో నిండుకుండను తలపిస్తోంది.



## పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

ప్రారంభించిన మంత్రులు సత్యవతి, శ్రీనివాస్ గౌడ్

**మన తెలంగాణ** / హైదరాబాద్ : చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో 15రోజుల పాటు నిర్వహించే నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాల ను పరిశీలించారు. వాటి ప్రత్యేకతలు, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. జాతీయ వినియోగదారులను చేనేత వస్త్రాల వైపుకు ఆకర్షించడంతో పాటు చేనేత వస్త్రాల విక్రయాలను పెంచడం, చేనేత రంగాన్ని ప్రోత్సహించడం ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా మార్కెట్ కల్పించడానికి ఒక గొప్ప వేదిక ఈ ఎక్స్‌పో అని తెలిపారు. మన నేతన్నల అద్భుతమైన నైపుణ్యం చేనేత వస్త్రాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ ఎక్స్‌పోలో టీఎస్‌కో ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## వికలాంగుల సంక్షేమంపై మంత్రి కొప్పుల సమీక్ష

చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారుల హాజరు



**మన తెలంగాణ** / హైదరాబాద్ : వికలాంగుల సహకార సంస్థ కార్యకలాపాలు, అమలు చేస్తున్న పథకాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. వికలాంగుల సహకార సంస్థ అనుసరించాల్సిన కార్యక్రమాలు, పలు అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, సంస్థ ఎండి శైలజ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా వికలాంగుల కోసం అధిక సంఖ్యలో బ్యాటరీ సైకిళ్ల కొనుగోలు, సంస్థ ఉద్యోగుల పిఆర్‌సి అమలు, వికలాంగులకు ఆత్మగౌరవ భవనం, సదరం సర్టిఫికెట్స్ కోసం ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుండి వికలాంగులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, వికలాంగుల చట్టం అమలు పై అన్ని జిల్లాలో అవగాహన కార్యక్రమాలు వంటి పలు అంశాలను చర్చించారు. వికలాంగుల శాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రబంజన్ రావు ఎడి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఇసుక లారీ బీభత్సం



**మన తెలంగాణ**/జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : ఇసుక లారీ అదుపు తప్పి బీభత్సం సృష్టించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ కూడలికి సమీపంలో చోటుచేసుకుంది. సోమవారం మ ధ్యాహ్న సమయంలో భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళుతున్న ఏపి 24వై4447నెంబర్ గల ఇసుక లారీ అంబేద్కర్ కూడలికి సమీపంలో రా గానే అదుపుతప్పి పార్కింగ్ చేసి ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలపై నుండి దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో రెండు కార్లు దెబ్బతినగా, సుమారు 10ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దుకాణం నుంచి అప్పుడే బ యటకు వచ్చిన వెలిశెట్టి రంజిత్ మోటార్ సైకిల్‌ను లారీ వచ్చి ఢీకొనగా వాహనాల మధ్యలో చాలా సేపు ఇరుక్కుపోయి తల్లడిల్లిపోయాడు. సు మారు గంట పాటు సహాయక చర్యలు చేపట్టి అతన్ని బయటకు తీసి ట్రా ఫిక్‌ను క్లియరెన్స్ చేశారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భూ పాలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ

- దేశానికి పివి చేసిన సేవలను కాంగ్రెస్ మరిచిపోయేలా ప్రయత్నాలు
- నిజామాబాద్‌లో పివి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్‌సి కవిత





**మన తెలంగాణ**/నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దేశానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు చేసిన సేవలను మరిచిపోవడమే కాకుండా మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పివి కొనియాడారు. సోమవారం నిజామాబాద్‌లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి నరసింహారావు విగ్రహాన్ని పివి కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్‌రావుతో కలిసి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకార్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో మొత్తం కుదైలైన సందర్భంలో పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమో రామచంద్ర అనుకుంటున్న క్లిష్ట సమయంలో ప్రధాని అయిన పివి కేవలం తన మేధోసంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూనుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళ జాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు పివి తీసుకున్న చర్యల వల్ల ఈరోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికి మర్చిపోదని స్పష్టం చేశారు. కానీ అటువంటి విషయాన్ని కూడా మరిచిపోయి మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతి తెలంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటి చెబుతామని ప్రపంచానికి పివి స్ఫూర్తిని పంచుతామని అన్నారు. పివి విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్‌కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికి తెలుస్తుందని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి 14భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తి కాదని కొనియాడారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటి సాంఘిక సంక్షేమ పాఠశాలలను సర్వేల్‌లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ విద్యాలయాలను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బో ర్గాం (పి) చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్‌రావు, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్ హాజరయ్యారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిలు పివి నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం : మంత్రి కెటిఆర్



**మనతెలంగాణ**/హైదరాబాద్ : కడుపులు కొట్టడమే తప్ప, మంచితనం కనుచూ పు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదలు, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపడుతున్న ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయమని మంత్రి కెటిఆర్ కొనియాడారు. ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులను మంత్రి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధిహామీ కూలీలకు లంచ్‌బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా తయారు చేసిన బ్యాగ్‌లను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ వినూత్న సేవలందిస్తున్నారని కెటిఆర్ ప్రశంసించారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాజాగా చేపట్టిన ఉ పాధి కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ మానవత్వంతో కూడుకుందని ఆయన కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా వారికి కూడా ఏదో చేయాలన్న సంకల్పంతో బ్యాగ్‌ల పంపిణీ ఆదర్శంగా, అనుసరణీయంగా ఉందని కెటిఆర్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలి : ఎంపి నామా

**మన తెలంగాణ**/ఖమ్మం బ్యూరో : చేనేత కార్మికులకు సంబంధించి నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలని బిఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కానిస్ట్యూషన్ క్లబ్ లో అఖిల భారత పద్మశాలి సంఘం హ్యాండ్లూమ్ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపి నామా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. చేనేతల అభివృద్ధి కి తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తూ ఆ రంగం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటీషిస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరడంతో పాటు పోచంపల్లిలో మూతబడిన చేనేత పార్క్ ను తిరిగి ఏర్పాటు చేసేందుకు కెటిఆర్ కేంద్రానికి పలు లేఖలు రాసిన సంగతిని నామా గుర్తు చేశారు. తాను రైతు బిడ్డనని, చిన్నతనంలో తన తల్లిదండ్రులు చేనేత వస్త్రాలనే ధరించే వారని నామా అన్నారు.

# మద్యం మత్తులో దారుణం

యువతిని వివస్త్రను చేసిన ప్రబుద్ధుడు

నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు



బాధితురాలికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లిన మహిళాలు

**మన తెలంగాణ**/జవహర్‌నగర్: మద్యం మత్తులో నడిరోడ్డులో యువతిపై దాడి చేసి ఆపై వివస్త్రను చేశాడో ఓ దుర్మార్గుడు. కాపాడటానికి అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో ఎవరూ ముందుకు రావడానికి సాహసం చేయలేదు. దీంతో ఒంటిపై నూలుపోగు లేకుండా భయంతో అల్లాడిపోయింది. ఈ అమానీయమైన ఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుషాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి, జవహర్‌నగర్ డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వడ్డెర పెద్ద మారయ్య (28) కూలిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు మద్యం తాగి రోడ్డుపై వచ్చే వారితో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి తల్లితో పాటు బయటకు వచ్చిన అతడు బాలాజీనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (26) రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వచ్చి ఆమెపై చేయివేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో యువతి ఎదురు తిరిగి అతనిపై చేయి చేసుకుంది. ఈ సంఘటనతో ఆ యువతితో మారయ్య, అతని తల్లి గొడవపడ్డారు. దీంతో రెచ్చిపోయిన మారయ్య ఆ యువతిపై విచక్షణరహితంగా దాడి చేసి ఒంటిపై ఉన్న బట్టలను చింపి వివస్త్రను చేశాడు. అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో వారు భయపడ్డారు. అటుగా వచ్చిన ఓ మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడికి పాల్పడటంతో భయంతో పారిపోయింది. కొద్ది సేపటికి ముగ్గురు మహిళలు ముందుకు వచ్చి ఒంటిపై కవర్ కప్పి రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాధిత మహిళతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ కావ్య, కార్పొరేటర్లు ఆలూరి సంగీతారాజశేఖర్, లలితాయాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డితో పాటు పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధిత మహిళకు న్యాయం చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### రక్షణకు రాకుండా రికార్డు చేశారు : బాధితురాలు

తనను వివస్త్రను చేసేందుకు నిందితుడు ప్రయత్నించిన సమయంలో స్థానికులు ఎవరూ తనకు సహాయంగా రాలేదని బాధిత యువతి చెబుతుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ బస్టాండ్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న యువతిపై పెద్దమారయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై నిలదీస్తే తనపై దాడి చేశాడని బాధితురాలు మీడియాకు చెప్పారు. అయితే ఈ విషయమై తనను రక్షించాలని కోరినా కూడ ఎవరూ కూడ రాలేదన్నారు. ఒక వ్యక్తి తనను కాపాడేందుకు ప్రయత్నిస్తే పెద్దమారయ్య అతడిపై దాడికి యత్నించినట్టుగా బాధితురాలు చెప్పారు. స్థానికులు కొందరు తనకు రక్షణ రాకుండా ఈ ఘటనను సెల్ ఫోన్లలో రికార్డు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# కొండాలక్ష్మణ్ బాపూజీకి కాంగ్రెస్ నివాళి



**మన తెలంగాణ** / హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టిపిసిసి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వీవర్ సెల్ చైర్మన్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారు తమ నైపుణ్యంతో సమాజానికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్ని పరిశ్రమలు ఉన్నా చేనేత కు ఉండే విలువ చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కొండ లక్ష్మణ్ బాపూజీ అని కాని కెసిఆర్ ఆయనను మరిచిపోయారన్నారు. అమరవీరుల స్థూపం పెట్టినా కొండ లక్ష్మణ్ బాపుజి పేరు లేకుండా చేశారన్నారు. చేనేతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్పొరేట్ కంపెనీలు అన్ని రంగాలలో చేరి చేనేత వృత్తులను దెబ్బతీసాయని, చేనేతకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సహం ఇవ్వడం లేదన్నారు. బతుకమ్మ చీరల పేరుతో బొంబాయి నుంచి చీరలు తెచ్చి సిరిసిల్ల చీరలంటూ మోసం చేశారని ఆరోపించారు. చేనేత రంగానికి ఎలాంటి సేవలు కావాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలోకి రాగానే తీరుస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.


**ఫారం-G**

**కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ & తెలంగాణల వద్ద ఇ-కామర్స్ ఇండస్ట్రీగా ఆపరేట్ చేస్తున్న 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వక్తీకరణ కోరుతూ ఆహ్వానము**

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

| సంబంధిత వివరములు | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ యొక్క PAN/ CIN/ LLP No. లతో పాటు పేరు | 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U72200KA2015PTC079186 |
| 2. | రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా | వుయ్ వర్క్, 1వ అంతస్తు, బ్లాక్ ఎల్ ఎంబసీటెక్ గ్రామం, ఔటర్ రింగ్ రోడ్, దేవరబిసనహళ్ళి, బెంగళూరు, కర్ణాటక-560103 |
| 3. | URL వెబ్‌సైట్ | www.shopx.in |
| 4. | ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటుచేసిన ప్రదేశం వివరములు | కంపెనీవారు మొబైల్ అప్లికేషన్ ద్వారా బిజినెస్ టు బిజినెస్ ("B2B") మోడల్‌పై వివిధ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు FMCG, సంబంధిత ఎలక్ట్రానిక్స్, మొబైల్స్‌లో ట్రేడింగ్ చేయుటకు "Shopx"ను ఏర్పాటు చేసినారు. అంతేగాక కంపెనీవారు వివిధ బ్రాండ్లు/తయారీదారులకు డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్‌తో కలుపుకొని కొనుగోలుదారులకు మరియు అమ్మకందారులకు end to end సేవలను ఏర్పాటుచేసినారు. కార్పొరేట్ డేటార్ గురించి తదుపరి వివరములు మరియు కనిపించని ఆస్తులను "తీర్మాన ప్రొసీజర్స్" ట్యాబ్ క్రింద వెబ్‌సైట్: www.shopx.in లోని "టీజర్"లో అప్‌లోడ్ చేసినారు. |
| 5. | ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క సామర్థ్యంగల స్థాపన | వర్తించదు |
| 6. | గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం | ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు INR 66.09 కోట్లు |
| 7. | ఉద్యోగులు/పనివారల సంఖ్య | ఎవరు లేరు |
| 8. | గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్ల వద్ద (షెడ్యూల్స్‌తో) లభించిన వాటితో కలుపుకొని తదుపరి వివరములు, రుణదాతల జాబితా, ప్రాసెస్ యొక్క అనంతర పరిణామాల కొరకు లభించిన సంబంధిత తేదీలు | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 9. | కోడ్ వద్ద లభించు, సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హతా ప్రామాణికము | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్ క్రింద లభించు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ప్రాసెస్ డాక్యుమెంట్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేది | 23 ఆగస్టు, 2023 |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేది | 02 సెప్టెంబర్, 2023 |
| 12. | ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేది | 07 సెప్టెంబర్, 2023 |
| 13. | EOI దాఖలు ప్రాసెస్‌కు ఇ-మెయిల్ ఐడి | IP.10iCSPL@in.gt.com |

సం/- సురేంద్ర రాజ్ గ్యాంగ్
(IBBI/IPA-001/1P-P01066/2017-2018/11773)
తీర్మాన నిపుణులు (ఆర్‌పి)
10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
జిటి రీస్ట్రక్చరింగ్ సర్వీసెస్ ఎల్‌ఎల్‌పి, ఎల్ 41, కన్నాట్ సర్కస్, న్యూ ఢిల్లీ-110001

తేది: 8 ఆగస్టు, 2023
ప్రదేశము: న్యూ ఢిల్లీ



IIFL HOME LOAN

ఐఐఎఫ్‌ఎల్ హౌస్, సన్ ఇన్ఫోటెక్ పార్క్, రోడ్డు నం. 16వి, ప్లాట్ నం. బి-23, ఎంఐడిసి థాణే ఇండస్ట్రియల్ ఏరియా, వాగ్లే ఎస్టేట్, థాణే-400604

CIN No.: U65993MH2006PLC166475

ఈ నోటీసు ద్వారా, సాధారణ ప్రజానీకానికి మరియు ఐఐఎఫ్‌ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా, డోర్ నం. 1-81, 1వ అంతస్తు, రంగా థియేటర్ ఎదురుగా, సూర్యాపేట రోడ్డు, కోదాడ, తెలంగాణ-508206 చిరునామాలో ఉన్న ఐఐఎఫ్‌ఎల్ హోమ్ లోన్ బ్రాంచ్ 24 నవంబరు 2023 నుంచి మూసివేయబడుతుంది.

పైన తెలియజేసిన విషయం గమనించవలసిందిగా మరియు మీకు సమీపంలో ఉన్న ఇతర ఐఐఎఫ్‌ఎల్ హోమ్‌లోన్ బ్రాంచిలను తెలుసుకునేందుకు iiflhomeloans.com/locate-us సందర్శించవలసిందిగా కస్టమర్‌లను మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరడమైనది.



## పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

### ప్రారంభించిన మంత్రులు సత్యవతి, శ్రీనివాస్ గౌడ్

**మన తెలంగాణ** / హైదరాబాద్ : చేనేత దినోత్సవం సందర్భంగా హైద రాబాద్ పీపుల్స్ ప్లాజాలో 15రోజుల పాటు నిర్వహించే నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ తో కలసి ప్రారంభిం చారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాల ను పరిశీలించారు. వాటి ప్రత్యేకతలు, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తా యని అన్నారు. జాతీయ వినియోగదారులను చేనేత వస్త్రాల వైపుకు ఆక ర్షించడంతో పాటు చేనేత వస్త్రాల విక్రయాలను పెంచడం, చేనేత రంగా న్ని ప్రోత్సహించడం ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా మార్కెట్ కల్పించడానికి ఒక గొప్ప వేదిక ఈ ఎక్స్‌పో అని తెలిపారు. మన నేతన్నల అద్భుతమైన నైపుణ్యం చేనేత వస్త్రాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మి కులను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చే యాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ ఎక్స్‌పోలో టీఎస్‌కో ఉత్ప త్తులపై 20 నుంచి 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## వికలాంగుల సంక్షేమంపై మంత్రి కొప్పుల సమీక్ష

### చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారుల హాజరు



**మన తెలంగాణ** / హైదరాబాద్ : వికలాంగుల సహకార సంస్థ కార్యక లాపాలు, అమలు చేస్తున్న పథకాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమ వారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. వికలాంగుల సహకార సంస్థ అనుసరించాల్సిన కార్య క్రమాలు, పలు అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమా వేశంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, సంస్థ ఎండి శైలజ ఇతర అధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా వికలాంగుల కోసం అధిక సంఖ్యలో బ్యాటరీ సైకిళ్ల కొనుగోలు, సంస్థ ఉద్యోగుల పిఆర్‌సి అమలు, వికలాంగులకు ఆత్మగౌరవ భవనం, సదరం సర్టిఫికెట్స్ కోసం ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుండి వికలాంగులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, వికలాంగుల చట్టం అమలు పై అన్ని జిల్లాలో అవగాహన కార్యక్రమాలు వంటి పలు అంశాలను చర్చించారు. వికలాంగుల శాఖ పరిధిలో ఉన్న సమస్య లను వెంటనే పరిష్కరించాలని, కొన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రబంజన్ రావు ఎడి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఇసుక లారీ బీభత్సం



**మన తెలంగాణ**/జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : ఇసుక లారీ అదుపు తప్పి బీభత్సం సృష్టిం చిన సంఘటన జయశంకర్ భూపా లపల్లి జిల్లా అంబేద్కర్ కూడలికి సమీపంలో చోటుచేసుకుంది. సోమ వారం మ ధ్యాహ్న సమయంలో భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళుతున్న ఏపి 24వై4447నెంబర్ గల ఇసుక లారీ అంబేద్కర్ కూడలికి సమీపంలో రా గానే అదుపుతప్పి పార్కింగ్ చేసి ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలపై నుండి దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో రెండు కార్లు దెబ్బతినగా, సుమారు 10ద్విచక్ర వాహ నాలు ధ్వంసమయ్యాయి. దుకాణం నుంచి అప్పుడే బ యటకు వచ్చిన వెలిశెట్టి రంజిత్ మోటార్ సైకిల్‌ను లారీ వచ్చి ఢీకొనగా వాహనాల మధ్యలో చాలా సేపు ఇరుక్కుపోయి తల్లడిల్లిపోయాడు. సు మారు గంట పాటు సహాయక చర్యలు చేపట్టి అతన్ని బయటకు తీసి ట్రా ఫిక్‌ను క్లియ రెన్స్ చేశారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భూ పాలపల్లి పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**ఫారం-G**

**కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ & తెలంగాణల వద్ద ఇ-కామర్స్ ఇండస్ట్రీగా ఆపరేట్ చేస్తున్న 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వక్తీకరణ కోరుతూ ఆహ్వానము**

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)


| | సంబంధిత వివరములు | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ యొక్క PAN/ CIN/ LLP No. లతో పాటు పేరు | 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U72200KA2015PTC079186 |
| 2. | రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా | వుయ్ వర్క్, 1వ అంతస్తు, బ్లాక్ ఎల్ ఎంబసిటెక్ గ్రామం, ఔటర్ రింగ్ రోడ్, దేవరబిసనహళ్ళి, బెంగళూరు, కర్ణాటక-560103 |
| 3. | URL వెబ్‌సైట్ | www.shopx.in |
| 4. | ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటుచేసిన ప్రదేశం వివరములు | కంపెనీవారు మొబైల్ అప్లికేషన్ ద్వారా బిజినెస్ టు బిజినెస్ ("B2B") మోడల్‌పై వివిధ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు FMCG, సంబంధిత ఎలక్ట్రానిక్స్, మొబైల్స్‌లో ట్రేడింగ్ చేయుటకు "Shopx"ను ఏర్పాటు చేసినారు. అంతేగాక కంపెనీవారు వివిధ బ్రాండ్లు/తయారీదారులకు డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్‌తో కలుపుకొని కొనుగోలుదారులకు మరియు అమ్మకందారులకు end to end సేవలను ఏర్పాటుచేసినారు. కార్పొరేట్ డేటార్ గురించి తదుపరి వివరములు మరియు కనిపించని ఆస్తులను "తీర్మాన ప్రొసీజర్స్" ట్యాబ్ క్రింద వెబ్‌సైట్: www.shopx.in లోని "టీజర్"లో అప్‌లోడ్ చేసినారు. |
| 5. | ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క సామర్థ్యంగల స్థాపన | వర్తించదు |
| 6. | గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/ సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం | ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు INR 66.09 కోట్లు |
| 7. | ఉద్యోగులు/పనివారల సంఖ్య | ఎవరు లేరు |
| 8. | గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్ల వద్ద (షెడ్యూల్స్‌తో) లభించిన వాటితో కలుపుకొని తదుపరి వివరములు, రుణదాతల జాబితా, ప్రాసెస్ యొక్క అనంతర పరిణామాల కొరకు లభించిన సంబంధిత తేదీలు | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 9. | కోడ్ వద్ద లభించు, సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హతా ప్రామాణికము | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్ క్రింద లభించు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ప్రాసెస్ డాక్యుమెంట్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేది | 23 ఆగస్టు, 2023 |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేది | 02 సెప్టెంబర్, 2023 |
| 12. | ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేది | 07 సెప్టెంబర్, 2023 |
| 13. | EOI దాఖలు ప్రాసెస్‌కు ఇ-మెయిల్ ఐడి | IP.10iCSPL@in.gt.com |

సం/- సురేంద్ర రాజ్ గ్యాంగ్
(IBBI/IPA-001/1P-P01066/2017-2018/11773)
తీర్మాన నిపుణులు (ఆర్‌పి)
10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
జిటి రీస్ట్రక్చరింగ్ సర్వీసెస్ ఎల్‌ఎల్‌పి, ఎల్ 41, కన్నాట్ సర్కస్, న్యూ ఢిల్లీ-110001

తేది: 8 ఆగస్టు, 2023
ప్రదేశము: న్యూ ఢిల్లీ


# ఆల్మట్టి ఫుల్.. గేట్లు ఎత్తివేత

- వారం రోజుల్లో పూర్తి స్థాయికి తుంగభద్ర
- తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు
- 50శాతం నిండిన శ్రీశైలం
- గోదావరిలో తగ్గిన వరద ప్రవాహం
- భద్రాచలం వద్ద 20.30 అడుగులకు నీటిమట్టం



**మనతెలంగాణ**/హైదరాబాద్ : పడమటి కనుమల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. కృష్ణానది పరివాహకంగా కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలో ఆల్మట్టి జలాశయంలో నీటినిలువ గరిష్ట స్థాయికి చేరి నిండుకుండను తలపి స్తోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని ఆల్మట్మి ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఆల్మట్టి ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 129.72 టిఎంసీలు కాగా, సోమవారం సాయంత్రానికి ఆల్మటి రిజర్వాయర్‌లో నీటి నిలువ 126.38 టిఎంసీ లకు చేరుకుంది. ఇక కేవలం మూడు అడుగులు మాత్ర మే కుషన్ ఉండటంతో ప్రాజెక్టు అధికారులు ముందు జాగ్రత్తగా గేట్లు ఎత్తివేశారు. ఎగువ నుంచి ఆల్మట్టి ప్రాజ క్టులోకి 70వేల క్యూసెక్కులు వరదనీరు చేరుతోంది. దీం తో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్టుగా రిజర్వాయర్ నుంచి బయటకు వదిలిపెడుతున్నారు. మరో వైపు కృష్ణన దికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర ప్రాజెక్టులో కూడా నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరువవుతోంది. ఈ ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటినిలువ సామర్ధ్యం 105టి ఎంసీలు కాగా సోమవారం నాటికి నీటి నిలువ 86టిఎం సీలకు చేరుకుంది. ఎగువ నుంచి తుంగభద్ర జలాశయం లోకి 8870 క్యూసెక్కుల నీరు చేరుతోంది. మరో వారం రోజుల్లో తుంగభద్ర ప్రాజెక్టు కూడా గరిష్ట స్థాయికి చేరు కునే అవకాశాలు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి కాలువల కింద ఆయకట్టుకు ఇప్పటికే సాగునీటి విడుదలను ప్రారంబించారు.

### తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు

ఎగువన ఆల్మట్టి తోపాటు నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండిపోవటంతో కృష్ణమ్మ తెలుగురాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 37.64టిఎంసీలు కాగా, ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 35.64టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 70వేలక్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు నుంచి బయటకు 63100క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన తెలుగు రాష్ట్రాల ముఖద్వారంగా ఉన్న జూరాల ప్రాజెక్టులోకి55 వేల క్యూసెక్కులు నీరు చేరుతోంది. జూరాల ప్రాజెక్టు ఇప్ప టికే గరిష్టస్థాయికి చేరువలో ఉంది. ఈ ప్రాజెక్టులో 9.66టిఎంసీల నీటినిలువ సామర్ధ్యం ఉండగా, సోమ వారం నాటికి 8.32టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి వస్తున్న నీటిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి అనంతరం 37221క్యూసెక్కుల నీటిని బయటకు విడు దల చేస్తున్నారు.

### 50శాతం నిండిన శ్రీశైలం

టిఎస్,ఏపి ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు సోమవారం నాటికి 50%నిండిపోయింది. ఈ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 215.81టిఎంసీలు కాగా, ఇప్పటికే నీటినిలువ 111.68టిఎంసీలకు చేరు కుంది. ఎగువ నుంచి 42129క్యూసెక్కుల నీరు చేరుతోం ది. దిగువన సాగర్ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి 312టిఎం సీలకు గాను 140టిఎంసీల నీరు నిలువ ఉంది.

### గోదావరికి తగ్గిన వరద

గోదావరిలో వరద ప్రవాహం క్రమేపి తగ్గుతూ వస్తోంది. ఎగువన మహారాష్ట్ర నుంచి శ్రీరాం సాగర్‌ప్రాజెక్టులోకి 5360క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఈ ప్రాజెక్టులో 90.300టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 84.81టిఎంసీల నీరు నిలువ ఉంది. కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పూర్తిగా నిలిచి పోయింది. రిజర్వార్‌లో 7.600టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 5.31టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 14151క్యూసెక్కుల నీరు చేరుతుండగా , 13,855క్యూసెక్కుల నీటిని బయటకు విడుదలు చేస్తు న్నారు. ప్రాజెక్టులో 20.175టిఎంసీల గరిష్ట స్థాయి నీటి నిలువకుగాను 19.26టిఎంసీలనీరు నిలువ ఉంది.

### లక్ష్మి బ్యారేజ్‌కి 2,05,980క్యూసెక్కుల వరద

ప్రాణహిత నది ద్వారా వరద ప్రవాహం నిలకడగా కొన సాగుతోంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్‌లోకి 2,05,980 క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా, వచ్చిన నీటిని వచ్చి నట్టుగా బయటకు వదిలేస్తున్నారు. తుపాకులగూడెం సమ్మక్క సాగర్‌లోకి 2,12,450 క్యూసెక్కుల నీరు చేరు తుండగా, వచ్చిన నీటని వచ్చినట్టుగా దిగువకు వదిలిపె డుతున్నారు. దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ప్రాజెక్టులోకి 1,85,397క్యూసెక్కుల నీరు చేరుతుండగా అంతే నీటిని దిగువకు వదిలిపెడుతున్నారు. భద్రాచలం వద్ద గోదావ రిలో నీటిమట్టం 20.30అడుగుల వద్ద నదిలో 1,85,397 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

### నిలిచిపోయిన మంజీరా ప్రవాహం

ఎగువన వర్షాలు లేకపోవటంతో మంజీరా నదిలో నీటి ప్రవాహాలు నిలిచి పోయాయి. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి చిన్న ధారగా 505క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రాజెక్టులో నీటినిలువ 29.917టిఎంసీల గరిష్ట స్థాయికి గాను 27.64టిఎంసీల నీరు నిలువ ఉంది. నిజాంసాగర్‌లోకి ఎగవ నుంచి 1505క్యూసెక్కులు నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటినిలువ 17.80టిఎంసీల గరిష్ఠ స్థాయిలో నిండుకుండను తలపిస్తోంది.

# కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ

- దేశానికి పివి చేసిన సేవలను కాంగ్రెస్ మరిచిపోయేలా ప్రయత్నాలు
- నిజామాబాద్‌లో పివి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్‌సి కవిత





**మన తెలంగాణ**/నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత విమర్శించారు. దేశానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు చేసిన సేవలను మరి చిపోవడమే కాకుండా మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూ లంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పి వి కొనియాడారు. సోమవారం నిజామాబాద్‌లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి నరసిం హారావు విగ్రహాన్ని పివి కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్‌రావుతో కలిసి కల్వ కుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకా ర్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో మొత్తం కుదైలైన సందర్భంలో పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమో రామచంద్ర అనుకుంటున్న క్లిష్ట సమయంలో ప్రధాని అయిన పివి కేవలం తన మేధోసంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మం త్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూ నుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళ జాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షించేం దుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపా రు. ఆనాడు పివి తీసుకున్న చర్యల వల్ల ఈరోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయ ని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికి మర్చిపోదని స్పష్టం చేశారు. కానీ అటు వంటి విషయాన్ని కూడా మరిచిపోయి మరిపిం చే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవా లను నిర్వహించారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తం గా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతి తె లంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటి చెబుతామని ప్రపంచానికి పివి స్పూర్తిని పంచుతామని అన్నా రు. పివి విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్‌కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికి తెలుస్తుం దని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి 14భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తి కాదని కొనియాడారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నర సింహారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు మొట్టమొదటి సాంఘిక సంక్షేమ పాఠశా లలను సర్వేల్‌లో ప్రారంభించారని గుర్తు చేశా రు. ఆ స్పూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ విద్యాలయా లను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బో ర్గాం (పి) చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని పివి నరసింహా రావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్‌రావు, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్ హాజర య్యారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో అతి థులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిలు పివి నరసింహా రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం : మంత్రి కెటిఆర్



**మనతెలంగాణ**/హైదరాబాద్ : కడుపులు కొట్టడమే తప్ప, మంచితనం కనుచూ పు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదలు, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపడుతున్న ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీ యమని మంత్రి కెటిఆర్ కొని యాడారు. ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులను మంత్రి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధిహామీ కూలీలకు లంచ్‌బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా తయారు చేసిన బ్యాగ్‌లను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ వినూత్న సేవలందిస్తున్నారని కెటిఆర్ ప్రశంసించారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాజాగా చేపట్టిన ఉ పాధి కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ మానవత్వంతో కూడుకుందని ఆయన కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా వారికి కూడా ఏదో చేయాలన్న సంక ల్పంతో బ్యాగ్‌ల పంపిణీ ఆదర్శంగా, అనుసరణీయంగా ఉందని కెటిఆర్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలి : ఎంపి నామా

**మన తెలంగాణ**/ఖమ్మం బ్యూరో : చేనేత కార్మికులకు సంబంధించి నేషనల్ హ్యాండ్లూమ్ ఫాలసీ ప్రకటించాలని బిఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కానిస్ట్యూషన్ క్లబ్ లో అఖిల భారత పద్మశాలి సంఘం హ్యాండ్లూమ్ విభాగ్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపి నామా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డారు. చేనేత కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. చేనేతల అభివృద్ధి కి తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తూ ఆ రంగం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటీశిస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరడంతో పాటు పోచంపల్లిలో మూతబడిన చేనేత పార్క్ ను తిరిగి ఏర్పాటు చేసేందుకు కెటిఆర్ కేంద్రానికి పలు లేఖలు రాసిన సంగతిని నామా గుర్తు చేశారు. తాను రైతు బిడ్డనని, చిన్నతనంలో తన తల్లిదండ్రులు చేనేత వస్త్రాలనే ధరించే వారని నామా అన్నారు.

# మద్యం మత్తులో దారుణం

### యువతిని వివస్త్రను చేసిన ప్రబుద్ధుడు

### నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు



బాధితురాలికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లిన మహిళాలు

**మన తెలంగాణ**/జవహర్‌నగర్: మద్యం మత్తులో నడి రోడ్డులో యువతిపై దాడి చేసి ఆపై వివస్త్రను చేశాడో ఓ దుర్మార్గుడు. కాపాడటానికి అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో ఎవరూ ముందుకు రావడానికి సాహసం చేయలేదు. దీంతో ఒంటిపై నూలుపోగు లేకుండా భయం తో అల్లాడిపోయింది. ఈ అమానీయమైన ఘటన ఆది వారం రాత్రి జవహర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సోమ వారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కుషాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి, జవహర్‌నగర్ డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వడ్డెర పెద్ద మారయ్య (28) కూలిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు మద్యం తాగి రోడ్డుపై వచ్చే వారితో గొడవ పడుతుండేవాడు. ఆది వారం రాత్రి ఇంట్లో గొడవ పడి తల్లితో పాటు బయటకు వచ్చిన అతడు బాలాజీనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (26) రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వచ్చి ఆమెపై చేయివేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో యువతి ఎదురు తిరిగి అతనిపై చేయి చేసుకుంది. ఈ సంఘటనతో ఆ యువతితో మారయ్య, అతని తల్లి గొడవపడ్డారు. దీంతో రెచ్చిపోయిన మారయ్య ఆ యువ తిపై విచక్షణరహితంగా దాడి చేసి ఒంటిపై ఉన్న బట్ట లను చింపి వివస్త్రను చేశాడు. అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో వారు భయపడ్డారు. అటుగా వచ్చిన ఓ మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడికి పాల్ప డటంతో భయంతో పారిపోయింది. కొద్ది సేపటికి ముగ్గురు మహిళలు ముందుకు వచ్చి ఒంటిపై కవర్ కప్పి రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసు కొని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాధిత మహిళతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ కావ్య, కార్పొరేటర్లు ఆలూరి సంగీ తారాజశేఖర్, లలితాయాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోఆ ప్షన్ సభ్యురాలు శోభారెడ్డితో పాటు పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధిత మహిళకు న్యాయం చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### రక్షణకు రాకుండా రికార్డు చేశారు : బాధితురాలు

తనను వివస్త్రను చేసేందుకు నిందితుడు ప్రయత్నించిన సమయంలో స్థానికులు ఎవరూ తనకు సహయంగా రాలే దని బాధిత యువతి చెబుతుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ బస్టాండ్ వద్ద నడుచు కుంటూ వెళ్తున్న యువతిపై పెద్దమారయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై నిలదీస్తే తనపై దాడి చేశాడని బాధితురాలు మీడియాకు చెప్పారు. అయితే ఈ విషయమై తనను రక్షించాలని కోరినా కూడ ఎవరూ కూడ రాలేదన్నారు. ఒక వ్యక్తి తనను కాపాడేం దుకు ప్రయత్నిస్తే పెద్దమారయ్య అతడిపై దాడికి యత్నిం చినట్టుగా బాధితురాలు చెప్పారు. స్థానికులు కొందరు తనకు రక్షణ రాకుండా ఈ ఘటనను సెల్ ఫోన్లలో రికార్డు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# కొండాలక్ష్మణ్ బాపూజీకి కాంగ్రెస్ నివాళి



**మన తెలంగాణ** / హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టిపిసిసి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సమరయోధులు కొండ లక్ష్మ ణ్ బాపూజీకి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపి సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వీవర్ సెల్ చైర్మన్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారు తమ నైపుణ్యంతో సమాజా నికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్ని పరిశ్ర మలు ఉన్నా చేనేత కు ఉండే విలువ చాలా గొప్ప దని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కొండ లక్ష్మ ణ్ బాపూజీ అని కాని కెసిఆర్ ఆయ ననుమరిచిపోయారన్నారు. అమరవీరుల స్థూపం పెట్టినా కొండ లక్ష్మ ణ్ బాపుజి పేరు లేకుండా చేశారన్నారు. చేనేతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్పొరేట్ కంపెనీలు అన్ని రంగాలలో చేరి చేనేత వృత్తులను దెబ్బతీసాయని, చేనేతకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. బతుకమ్మ చీరల పేరుతో బొంబాయి నుంచి చీరలు తెచ్చి సిరిసిల్ల చీర లంటూ మోసం చేశారని ఆరోపించారు. చేనేత రంగానికి ఎలాంటి సేవలు కావాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలోకి రాగానే తీరుస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - 1**
**AT HYDERABAD**

**O.A.No. 124 OF 2023**

**Between:**
**State Bank of India, SARB-II, Chikkadapally, Hyderabad**
**Rep.by its Chief Manager ...Applicant**
**And**
**Mrs. Peddi Pavani, Proprietor of M/s. Laxmi Distributors & another ... Defendants**

**To**
**D-1: Mrs. Peddi Pavani, Proprietor of M/s. Laxmi Distributors, Female, aged Major,** 3-2-109/1, Kamala Nehru Colony, Armoor, Nizamabad District.


Please take notice that the above O.A. is filed against you for recovery of money **Rs.53,39,161/-** and the same is posted to **28.08.2023 at 10.30 a.m.** for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided ex-parte.

**(as per the orders of DRT)**

**(A.M. Kiran Kumar)**
**Advocate**
**1-9-330/A, 2nd Floor, Ramnagargundu,**
**Adikmet Road, Hyderabad - 500 044.**
**Date : 05.08.2023 COUNSEL FOR APPLICANT**

# ఆల్మట్టి ఫుల్.. గేట్లు ఎత్తివేత

- వారం రోజుల్లో పూర్తి స్థాయికి తుంగభద్ర
- తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు
- 50శాతం నిండిన శ్రీశైలం
- గోదావరిలో తగ్గిన వరద ప్రవాహం
- భద్రాచలం వద్ద 20.30 అడుగులకు నీటిమట్టం



**మనతెలంగాణ**/హైదరాబాద్ : పడమటి కనుమల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. కృష్ణానది పరివాహకంగా కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలో ఆల్మట్టి జలాశయంలో నీటినిలువ గరిష్ట స్థాయికి చేరి నిండుకుండను తలపిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహాలను దృష్టిలో పెట్టుకుని ఆల్మట్మి ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఆల్మట్టి ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 129.72 టిఎంసీలు కాగా, సోమవారం సాయంత్రానికి ఆల్మటి రిజర్వాయర్‌లో నీటి నిలువ 126.38 టిఎంసీలకు చేరుకుంది. ఇక కేవలం మూడు అడుగులు మాత్రమే కుషన్ ఉండటంతో ప్రాజెక్టు అధికారులు ముందు జాగ్రత్తగా గేట్లు ఎత్తివేశారు. ఎగువ నుంచి ఆల్మట్టి ప్రాజక్టులోకి 70వేల క్యూసెక్కులు వరదనీరు చేరుతోంది. దీంతో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్టుగా రిజర్వాయర్ నుంచి బయటకు వదిలిపెడుతున్నారు. మరో వైపు కృష్ణనదికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర ప్రాజెక్టులో కూడా నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరువవుతోంది. ఈ ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటినిలువ సామర్ధ్యం 105టిఎంసీలు కాగా సోమవారం నాటికి నీటి నిలువ 86టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి తుంగభద్ర జలాశయంలోకి 8870 క్యూసెక్కుల నీరు చేరుతోంది. మరో వారం రోజుల్లో తుంగభద్ర ప్రాజెక్టు కూడా గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్ లోని హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి కాలువల కింద ఆయకట్టుకు ఇప్పటికే సాగునీటి విడుదలను ప్రారంబించారు.

### తెలుగు రాష్ట్రాలకు కృష్ణమ్మ పరుగులు

ఎగువన ఆల్మట్టి తోపాటు నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండిపోవటంతో కృష్ణమ్మ తెలుగురాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 37.64టిఎంసీలు కాగా, ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 35.64టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 70వేలక్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు నుంచి బయటకు 63100క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన తెలుగు రాష్ట్రాల ముఖద్వారంగా ఉన్న జూరాల ప్రాజెక్టులోకి55 వేల క్యూసెక్కులు నీరు చేరుతోంది. జూరాల ప్రాజెక్టు ఇప్పటికే గరిష్టస్థాయికి చేరువలో ఉంది. ఈ ప్రాజెక్టులో 9.66టిఎంసీల నీటినిలువ సామర్ధ్యం ఉండగా, సోమవారం నాటికి 8.32టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి వస్తున్న నీటిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి అనంతరం 37221క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

### 50శాతం నిండిన శ్రీశైలం

టిఎస్,ఏపి ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు సోమవారం నాటికి 50%నిండిపోయింది. ఈ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి నీటినిలువ సామర్ధ్యం 215.81టిఎంసీలు కాగా, ఇప్పటికే నీటినిలువ 111.68టిఎంసీలకు చేరుకుంది. ఎగువ నుంచి 42129క్యూసెక్కుల నీరు చేరుతోంది. దిగువన సాగర్ ప్రాజెక్టులో గరిష్ట స్థాయి 312టిఎంసీలకు గాను 140టిఎంసీల నీరు నిలువ ఉంది.

### గోదావరికి తగ్గిన వరద

గోదావరిలో వరద ప్రవాహం క్రమేపి తగ్గుతూ వస్తోంది. ఎగువన మహారాష్ట్ర నుంచి శ్రీరాం సాగర్‌ప్రాజెక్టులోకి 5360క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఈ ప్రాజెక్టులో 90.300టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 84.81టిఎంసీల నీరు నిలువ ఉంది. కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పూర్తిగా నిలిచి పోయింది. రిజర్వార్‌లో 7.600టిఎంసీల గరిష్ట స్థాయి నీటినిలువకుగాను 5.31టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 14151క్యూసెక్కుల నీరు చేరుతుండగా , 13,855క్యూసెక్కుల నీటిని బయటకు విడుదలు చేస్తున్నారు. ప్రాజెక్టులో 20.175టిఎంసీల గరిష్ట స్థాయి నీటి నిలువకుగాను 19.26టిఎంసీలనీరు నిలువ ఉంది.

### లక్ష్మి బ్యారేజ్‌కి 2,05,980క్యూసెక్కుల వరద

ప్రాణహిత నది ద్వారా వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్‌లోకి 2,05,980 క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా, వచ్చిన నీటిని వచ్చినట్టుగా బయటకు వదిలేస్తున్నారు. తుపాకులగూడెం సమ్మక్క సాగర్‌లోకి 2,12,450 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, వచ్చిన నీటని వచ్చినట్టుగా దిగువకు వదిలిపెడుతున్నారు. దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ప్రాజెక్టులోకి 1,85,397క్యూసెక్కుల నీరు చేరుతుండగా అంతే నీటిని దిగువకు వదిలిపెడుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 20.30అడుగుల వద్ద నదిలో 1,85,397 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

### నిలిచిపోయిన మంజీరా ప్రవాహం

ఎగువన వర్షాలు లేకపోవటంతో మంజీరా నదిలో నీటి ప్రవాహాలు నిలిచి పోయాయి. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి చిన్న ధారగా 505క్యూసెక్కుల నీరు వస్తోంది. ప్రాజెక్టులో నీటినిలువ 29.917టిఎంసీల గరిష్ట స్థాయికి గాను 27.64టిఎంసీల నీరు నిలువ ఉంది. నిజాంసాగర్‌లోకి ఎగవ నుంచి 1505క్యూసెక్కులు నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటినిలువ 17.80టిఎంసీల గరిష్ఠ స్థాయిలో నిండుకుండను తలపిస్తోంది.



## పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

### ప్రారంభించిన మంత్రులు సత్యవతి, శ్రీనివాస్ గౌడ్

**మన తెలంగాణ** / హైదరాబాద్ : చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో 15రోజుల పాటు నిర్వహించే నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాల ను పరిశీలించారు. వాటి ప్రత్యేకతలు, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. జాతీయ వినియోగదారులను చేనేత వస్త్రాల వైపుకు ఆకర్షించడంతో పాటు చేనేత వస్త్రాల విక్రయాలను పెంచడం, చేనేత రంగాన్ని ప్రోత్సహించడం ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా మార్కెట్ కల్పించడానికి ఒక గొప్ప వేదిక ఈ ఎక్స్‌పో అని తెలిపారు. మన నేతన్నల అద్భుతమైన నైపుణ్యం చేనేత వస్త్రాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ ఎక్స్‌పోలో టీఎస్‌కో ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## వికలాంగుల సంక్షేమంపై మంత్రి కొప్పుల సమీక్ష

### చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారుల హాజరు



**మన తెలంగాణ** / హైదరాబాద్ : వికలాంగుల సహకార సంస్థ కార్యకలాపాలు, అమలు చేస్తున్న పథకాలపై మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. వికలాంగుల సహకార సంస్థ అనుసరించాల్సిన కార్యక్రమాలు, పలు అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సమావేశంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళికేరి, సంస్థ ఎండి శైలజ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా వికలాంగుల కోసం అధిక సంఖ్యలో బ్యాటరీ సైకిళ్ల కొనుగోలు, సంస్థ ఉద్యోగుల పిఆర్‌సి అమలు, వికలాంగులకు ఆత్మగౌరవ భవనం, సదరం సర్టిఫికెట్స్ కోసం ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వం నుండి వికలాంగులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు, వికలాంగుల చట్టం అమలు పై అన్ని జిల్లాలో అవగాహన కార్యక్రమాలు వంటి పలు అంశాలను చర్చించారు. వికలాంగుల శాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రబంజన్ రావు ఎడి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఇసుక లారీ బీభత్సం



**మన తెలంగాణ**/జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : ఇసుక లారీ అదుపు తప్పి బీభత్సం సృష్టించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ కూడలికి సమీపంలో చోటుచేసుకుంది. సోమవారం మ ధ్యాహ్న సమయంలో భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళుతున్న ఏపి 24వై4447నెంబర్ గల ఇసుక లారీ అంబేద్కర్ కూడలికి సమీపంలో రా గానే అదుపుతప్పి పార్కింగ్ చేసి ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలపై నుండి దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో రెండు కార్లు దెబ్బతినగా, సుమారు 10ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దుకాణం నుంచి అప్పుడే బ యటకు వచ్చిన వెలిశెట్టి రంజిత్ మోటార్ సైకిల్‌ను లారీ వచ్చి ఢీకొనగా వాహనాల మధ్యలో చాలా సేపు ఇరుక్కుపోయి తల్లడిల్లిపోయాడు. సు మారు గంట పాటు సహాయక చర్యలు చేపట్టి అతన్ని బయటకు తీసి ట్రా ఫిక్‌ను క్లియరెన్స్ చేశారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భూ పాలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**ఫారం-G**

**కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ & తెలంగాణల వద్ద ఇ-కామర్స్ ఇండస్ట్రీగా ఆపరేట్ చేస్తున్న 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ఆహ్వానము**

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

| సంబంధిత వివరములు | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ యొక్క PAN/ CIN/ LLP No. లతో పాటు పేరు | 10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U72200KA2015PTC079186 |
| 2. | రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా | వుయ్ వర్క్, 1వ అంతస్తు, బ్లాక్ ఎల్ ఎంబసిటెక్ గ్రామం, ఔటర్ రింగ్ రోడ్, దేవరబిసనహళ్ళి, బెంగళూరు, కర్ణాటక-560103 |
| 3. | URL వెబ్‌సైట్ | www.shopx.in |
| 4. | ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటుచేసిన ప్రదేశం వివరములు | కంపెనీవారు మొబైల్ అప్లికేషన్ ద్వారా బిజినెస్ టు బిజినెస్ ("B2B") మోడల్‌పై వివిధ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు FMCG, సంబంధిత ఎలక్ట్రానిక్స్, మొబైల్స్‌లో ట్రేడింగ్ చేయుటకు "Shopx"ను ఏర్పాటు చేసినారు. అంతేగాక కంపెనీవారు వివిధ బ్రాండ్లు/తయారీదారులకు డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్‌తో కలుపుకొని కొనుగోలుదారులకు మరియు అమ్మకందారులకు end to end సేవలను ఏర్పాటుచేసినారు. కార్పొరేట్ డేటార్ గురించి తదుపరి వివరములు మరియు కనిపించని ఆస్తులను "తీర్మాన ప్రొసీజర్స్" ట్యాబ్ క్రింద వెబ్‌సైట్: www.shopx.in లోని "టీజర్"లో అప్‌లోడ్ చేసినారు. |
| 5. | ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క సామర్థ్యంగల స్థాపన | వర్తించదు |
| 6. | గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం | ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు INR 66.09 కోట్లు |
| 7. | ఉద్యోగులు/పనివారల సంఖ్య | ఎవరు లేరు |
| 8. | గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్ల వద్ద (షెడ్యూల్స్‌తో) లభించిన వాటితో కలుపుకొని తదుపరి వివరములు, రుణదాతల జాబితా, ప్రాసెస్ యొక్క అనంతర పరిణామాల కొరకు లభించిన సంబంధిత తేదీలు | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 9. | కోడ్ వద్ద లభించు, సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హతా ప్రామాణికము | www.shopx.inలో Insolvency Procedures ట్యాబ్ క్రింద లభించు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ప్రాసెస్ డాక్యుమెంట్‌ను రెఫర్ చేయండి లేదా IP.10iCSPL@in.gt.com కు ఇ-మెయిల్ చేయండి |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేది | 23 ఆగస్టు, 2023 |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేది | 02 సెప్టెంబర్, 2023 |
| 12. | ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేది | 07 సెప్టెంబర్, 2023 |
| 13. | EOI దాఖలు ప్రాసెస్‌కు ఇ-మెయిల్ ఐడి | IP.10iCSPL@in.gt.com |

సం/- సురేంద్ర రాజ్ గ్యాంగ్
(IBBI/IPA-001/1P-P01066/2017-2018/11773)
తీర్మాన నిపుణులు (ఆర్‌పి)
10i కామర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 8 ఆగస్టు, 2023
ప్రదేశము: న్యూ ఢిల్లీ
జిటి రీస్ట్రక్చరింగ్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి, ఎల్ 41, కన్నాట్ సర్కస్, న్యూ ఢిల్లీ-110001


# కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ

- దేశానికి పివి చేసిన సేవలను కాంగ్రెస్ మరిచిపోయేలా ప్రయత్నాలు
- నిజామాబాద్‌లో పివి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్‌సి కవిత





**మన తెలంగాణ**/నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దేశానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు చేసిన సేవలను మరిచిపోవడమే కాకుండా మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ధ్వజమెత్తారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పివి కొనియాడారు. సోమవారం నిజామాబాద్‌లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి నరసింహారావు విగ్రహాన్ని పివి కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్‌రావుతో కలిసి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకార్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితిలో మొత్తం కుదేలైన సందర్భంలో పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమో రామచంద్ర అనుకుంటున్న క్లిష్ట సమయంలో ప్రధాని అయిన పివి కేవలం తన మేధోసంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూనుకున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళ జాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షించేందుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు పివి తీసుకున్న చర్యల వల్ల ఈరోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికి మర్చిపోదని స్పష్టం చేశారు. కానీ అటువంటి విషయాన్ని కూడా మరిచిపోయి మరిపించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతి తెలంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటి చెబుతామని ప్రపంచానికి పివి స్ఫూర్తిని పంచుతామని అన్నారు. పివి విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్‌కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికి తెలుస్తుందని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి 14భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తి కాదని కొనియాడారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నరసింహారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటి సాంఘిక సంక్షేమ పాఠశాలలను సర్వేల్‌లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ విద్యాలయాలను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలోని బో ర్గాం (పి) చౌరస్తా వద్ద భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్‌రావు, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణి, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేబిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్‌రావు, బిఆర్ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్ హాజరయ్యారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో అతిధులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత, పివి నరసింహారావు కొడుకు పివి ప్రభాకర్, కూతురు ఎమ్మెల్సీ సురభి వాణిలు పివి నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం : మంత్రి కెటిఆర్



**మనతెలంగాణ**/హైదరాబాద్ : కడుపులు కొట్టడమే తప్పు, మంచితనం కనుచూ పు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదలు, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపడుతున్న ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయమని మంత్రి కెటిఆర్ కొనియాడారు. ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులను మంత్రి అభినందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధిహామీ కూలీలకు లంచ్‌బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా తయారు చేసిన బ్యాగ్‌లను ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తూ వినూత్న సేవలందిస్తున్నారని కెటిఆర్ ప్రశంసించారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాజాగా చేపట్టిన ఉ పాధి కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ మానవత్వంతో కూడుకుందని ఆయన కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా వారికి కూడా ఏదో చేయాలన్న సంకల్పంతో బ్యాగ్‌ల పంపిణీ ఆదర్శంగా, అనుసరణీయంగా ఉందని కెటిఆర్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్లూమ్ పాలసీ ప్రకటించాలి : ఎంపి నామా

**మన తెలంగాణ**/ఖమ్మం బ్యూరో : చేనేత కార్మికులకు సంబంధించి నేషనల్ హ్యాండ్లూమ్ ఫాలసీ ప్రకటించాలని బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం న్యూఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ లో అఖిల భారత పద్మశాలి సంఘం హ్యాండ్లూమ్ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపి నామా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. చేనేతల అభివృద్ధి కి తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తూ ఆ రంగం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటీషిస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని కేంద్రాన్ని కోరడంతో పాటు పోచంపల్లిలో మూతబడిన చేనేత పార్క్ ను తిరిగి ఏర్పాటు చేసేందుకు కెటిఆర్ కేంద్రానికి పలు లేఖలు రాసిన సంగతిని నామా గుర్తు చేశారు. తాను రైతు బిడ్డనని, చిన్నతనంలో తన తల్లిదండ్రులు చేనేత వస్త్రాలనే ధరించే వారని నామా అన్నారు.

# మద్యం మత్తులో దారుణం

### యువతిని వివస్త్రను చేసిన ప్రబుద్ధుడు

### నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు



బాధితురాలికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లిన మహిళాలు

**మన తెలంగాణ**/జవహర్‌నగర్: మద్యం మత్తులో నడిరోడ్డులో యువతిపై దాడి చేసి ఆపై వివస్త్రను చేశాడో ఓ దుర్మార్గుడు. కాపాడటానికి అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో ఎవరూ ముందుకు రావడానికి సాహసం చేయలేదు. దీంతో ఒంటిపై నూలుపోగు లేకుండా భయంతో అల్లాడిపోయింది. ఈ అమానీయమైన ఘటన ఆదివారం రాత్రి జవహర్‌నగర్‌లో చోటుచేసుకుంది. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుషాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి, జవహర్‌నగర్ డిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వడ్డెర పెద్ద మారయ్య (28) కూలిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు మద్యం తాగి రోడ్డుపై వచ్చే వారితో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి తల్లితో పాటు బయటకు వచ్చిన అతడు బాలాజీనగర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (26) రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి వచ్చి ఆమెపై చేయివేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో యువతి ఎదురు తిరిగి అతనిపై చేయి చేసుకుంది. ఈ సంఘటనతో ఆ యువతితో మారయ్య, అతని తల్లి గొడవపడ్డారు. దీంతో రెచ్చిపోయిన మారయ్య ఆ యువతిపై విచక్షణరహితంగా దాడి చేసి ఒంటిపై ఉన్న బట్టలను చింపి వివస్త్రను చేశాడు. అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగటంతో వారు భయపడ్డారు. అటుగా వచ్చిన ఓ మహిళ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడికి పాల్పడటంతో భయంతో పారిపోయింది. కొద్ది సేపటికి ముగ్గురు మహిళలు ముందుకు వచ్చి ఒంటిపై కవర్ కప్పి రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మహిళ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాధిత మహిళతో కలిసి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ కావ్య, కార్పొరేటర్లు ఆలూరి సంగీతారాజశేఖర్, లలితాయాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డితో పాటు పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద బాధిత మహిళకు న్యాయం చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### రక్షణకు రాకుండా రికార్డు చేశారు : బాధితురాలు

తనను వివస్త్రను చేసేందుకు నిందితుడు ప్రయత్నించిన సమయంలో స్థానికులు ఎవరూ తనకు సహాయంగా రాలేదని బాధిత యువతి చెబుతుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ బస్టాండ్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న యువతిపై పెద్దమారయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై నిలదీస్తే తనపై దాడి చేశాడని బాధితురాలు మీడియాకు చెప్పారు. అయితే ఈ విషయమై తనను రక్షించాలని కోరినా కూడ ఎవరూ కూడ రాలేదన్నారు. ఒక వ్యక్తి తనను కాపాడేందుకు ప్రయత్నిస్తే పెద్దమారయ్య అతడిపై దాడికి యత్నించినట్టుగా బాధితురాలు చెప్పారు. స్థానికులు కొందరు తనకు రక్షణ రాకుండా ఈ ఘటనను సెల్ ఫోన్లలో రికార్డు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# కొండాలక్ష్మ ణ్ బాపూజీకి కాంగ్రెస్ నివాళి



**మన తెలంగాణ** / హైదరాబాద్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టిపిసిసి వీవర్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సమరయోధులు కొండ లక్ష్మ ణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వీవర్ సెల్ చైర్మన్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారు తమ నైపుణ్యంతో సమాజానికి తోడ్పాటు అందించారన్నారు. ఎన్ని పరిశ్రమలు ఉన్నా చేనేత కు ఉండే విలువ చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కొండ లక్ష్మ ణ్ బాపూజీ అని కాని కెసిఆర్ ఆయననుమరిచిపోయారన్నారు. అమరవీరుల స్థూపం పెట్టినా కొండ లక్ష్మ ణ్ బాపుజి పేరు లేకుండా చేశారన్నారు. చేనేతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్పొరేట్ కంపెనీలు అన్ని రంగాలలో చేరి చేనేత వృత్తులను దెబ్బతీసాయని, చేనేతకు ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. బతుకమ్మ చీరల పేరుతో బొంబాయి నుంచి చీరలు తెచ్చి సిరిసిల్ల చీరలంటూ మోసం చేశారని ఆరోపించారు. చేనేత రంగానికి ఎలాంటి సేవలు కావాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలోకి రాగానే తీరుస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయం

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**మన తెలంగాణ**/హైదరాబాద్ : రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజాస్వామ్య విజయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలిచితీరుతుందని ఆయనన్నారు. బిజెపి పాలకుల నిరంకుశ వైఖరికి ఇది చెంప పెట్టు లాంటిదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తిరిగి పార్లమెంట్ కు సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ చేనేత కార్మికులకు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అహింస పద్ధతులకు ఆయువు పోసిన నేత రంగాన్ని గౌరవించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. మహాత్మ గాంధీ లాంటి గొప్ప నాయకులు రాట్నాన్ని వడికి చేనేతకు ఉన్న ప్రాధాన్యత ను చాటి చెప్పారని గుర్తు చేశారు. నేడు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని ఆయనన్నారు.